గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఆర్.సుభాష్ రెడ్డిమరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఏ.శంకర నారాయణ

సివిల్ మిస్లేనియస్ అప్పీలు నెంబరు.8/2015

తీర్పు:-

(తీర్పు రాసి వెలువరించిన వారు గౌరవనీయ న్యాయమూర్తి ఆర్.సుభాష్ రెడ్డి)

విషయం మధ్యంతర దశలో లిస్టింగుకు తీసుకు వచ్చినప్పటికి, ఇరు పక్షాల న్యాయవాదుల విజ్ఞప్తి మేరకు అప్పీలు విచారణ అంతిమంగా చేపట్టి పరిష్కరించడమైనది.

2. ఐ.ఏ.నెంబరు.1127/2014 (ఐ.ఏ.నెంబరు.822/2014, ఒ.యస్.నెం. 231/2014)లో 15. 09. 2014 న అదనపు జిల్లా జడ్జి, గుంటూరు జారీ చేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ అప్పిలెంట్/ప్రతివాది నెం.1 ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలు దాఖలు చేశారు. ఐ.ఏ.నెంబరు.822/2014 (ఒ.యస్. నెం.231/2014)లో కోర్టు జారీ చేసిన మధ్యంతర నిషేధ ఉత్తర్వును రద్దు చేయాల్సిందిగా ఆమె ఆర్డర్ XXXIX, రూల్ 4, అందులోని భాగమైన సెక్షన్ 151 సిపిసి కింద వేసిన పిటిషన్ ఐ.ఏ.నెంబరు.1127/2014 (ఐ.ఏ.నెం. 822/2014, ఒయస్ నెం.231/2014) ను కొట్టివేయడంతో ఈ అప్పీలు దాఖలైంది.

3. అప్పీలుదారు/ప్రతివాది నెం.1 మరియు ప్రతివాది నెం 1,2 మరియు 3 వరకు వాదులు మరియు ప్రతివాది నెం. 4నుండి 13వరకు దావా నెం.231/2014లో ప్రతివాదులు నెం.2 నుండి 11 వరకు ఉన్నారు. అనుకూలత నిమిత్తం, ఈ అప్పీలులో, పార్టీలు దావాలో దిగువ కోర్టులో పేర్కొన్న వరస క్రమం ప్రకారం సూచించడం జరిగింది.

4. వాది నెం.1 దివంగత రమేష్ బాబు భార్య. వాది నెం. 2 మరియు 3 వారి పిల్లలుపైన పేర్కొనబడిన దావా ఆస్తుల విభజన మరియు విడివిడి ఆధిపత్యాల కోసం ప్లేంటిఫ్లు దాఖలు చేశారు. దావా షెడ్యూలు ఆస్తులను రెండు సమ భాగాలుగా విభజించి వాళ్లకి ఒక్కో భాగాన్ని కేటాయించాల్సిందని వాళ్ల విజ్ఞప్తి. వాదుల కథనము ప్రకారము ,దావా షెడ్యూలు ఆస్తులు ఉమ్మడి కుటుంబ ఆస్తులు.దావా పెండింగులో ఉండగా ప్రతివాదులు దావా షెడ్యూలు ఆస్తులను 18-07-2014 తేది వరకు అన్యాక్రాంతం

చేయకుండా మధ్యకాలిక నిషేదాజ్ఞ మంజూరు కోసం వాళ్లు ఆర్డర్XXXIX, రూల్స్ 1 మరియు 2 సిపిసిలను అనుసరించి ఐ.ఏ.నెంబరు.822/2014 దాఖలు చేశారు. మొదట, దిగువ కోర్టు మధ్య కాలిక నిషేధ ఉత్తర్వు 18.06.2014 తేదిన మంజూరు చేసింది.అటు తర్వాత సదరు మధ్యంతర ఉత్తర్వులు రద్దు చేయాల్సిందిగా కోరుతూ ప్రతివాది నెం.1 దరఖాస్తు ఐ.ఏ.నెం.1127/2014 ను దాఖలు చేశాడు.అది కొట్టేస్తూ 15.09.2014. తేదీన కోర్టు తీర్పు వెలువరించింది. దీన్ని సవాలు చేస్తూ అతను ప్రస్తుత అప్పీలు వేశాడు.

5. ప్రధానంగా అప్పీలుదారు/ప్రతివాది నెం.1 తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ వాది నెం.1 భర్త తన జీవిత కాలంలో దావా ఒ.యస్.నెంబరు.274/1995 అదనపు సబార్డినేట్ జడ్జి కోర్టు గుంటూరులో ఆమె తండ్రికి వ్యతిరేకంగా దావా షెడ్యూలు ఆస్తుల పైన యాజమాన్య హక్కును ప్రకటించాల్సిందిగా అభ్యర్ధిస్తూ దాఖలు చేశాడు. ఉమ్మడి కుటుంబ ఆస్తుల పంపకం మౌఖికంగా (నోటి మాటగా) జరిగినట్టు అందులో వివరించారు. విద్యావంతుడైన న్యాయవాది వాదిస్తూ దావా ఒ.యస్.నెం.274/1995లో ఆస్తులన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులుగా పత్ర సహితంగా చూపినప్పటికి, కోర్టు వాటిని పరిగణనలోకి తీసుకోలేదని విన్నవించాడు.

6. అందుకు భిన్నంగా ప్రతివాదులు/వాదుల తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదిస్తూ సదరు డిక్రీ వంచనతో పొందినట్టు గాను, సదరు దావా 17-10-1995 తేదీన దాఖలు చేశారని, మరియు 07-11-1995 తేదీన డిక్రీ అయినట్టుగా అనగా ఇరవై రోజులలో, అని ప్లేంటిఫ్ యొక్క న్యాయవాది ప్రత్యేకంగా వాదించాడని కోర్టుకు నివేదించాడు.ఆమె భర్త దివంగత రమేశ్ బాబు తన జీవిత కాలంలో ఏ వకీలు ద్వారా ఎలాంటి దావా దాఖలు చేయలేదని, మొత్తం కథనం దావా దాఖలు చేయడం మరియు డిక్రీ పొందడం వంచనతో కూడుకున్నదని కోర్టుకు విన్నవించాడు.

7. ఇరు పక్షాల వాదనలను విని కోర్టు ముందున్న కేసు పూర్వాపరాలు పరిశీలించాము.

8.ఈ కేసులో మరెవరో కాదు, దివంగత రమేష్ బాబు చట్ట రీత్యా వారసులన్న విషయం గమనించదగ్గది. దావా షెడ్యూలు ఆస్తుల విభజన హక్కులకు రక్షణ కల్పించాలని వాళ్లు అభ్యర్ధిస్తున్నారు. తొలుత 18.06.2014 తేదీన మంజూరయిన మధ్యంతర నిషేధ ఉత్తర్వులు అప్పటి నుంచి కొనసాగుతున్నాయి అప్పీలుదారు/ప్రతివాది నెం. 1 వాదన దావా షెడ్యూలు ఆస్తులు గతంలో మౌఖికంగా పంపకం జరిగిన వ్యవహారం క్రింది కోర్టు ఇరు పక్షాల వాంగ్మూలాలు నమోదు చేసిన తర్వాత పరిశీలించాల్సిన విషయం మాత్రమే. వాది నెం. 1 యొక్క భర్త ఓ.ఎస్.నెం.274/1995 లో దాఖలు చేసియున్నట్లుగా అప్పీలుదారు/ప్రతివాది నెం. 1 యొక్క విద్యావంతుడైన న్యాయవాది ప్రతివాదనకు

సంబంధించి, దివంగత రమేష్ బాబు, తన జీవితకాలంలో ఎటువంటి దావా దాఖలు చేయలేదని మరియు సదరు దావా దాఖలు చేసి డిక్రీ పొందినట్లు దివంగత రమేష్ బాబు వారసులకు వాటా దక్కకుండా చేయాలని, ఇది మోసపూరిత చర్యయే అని ప్రతివాదులు/వాదులచే నిర్దిష్టముగా వాదించబడినది.

9.తన వాదనకు బలంచే కూర్చే ఉద్దేశంతో అప్పీలుదారు/ప్రతివాది నెం. 1 తరపున విద్యావంతుడైన న్యాయవాది డి.ఐలయ్య వర్సెస్ డి.రామయ్య కేసులో ఈ కోర్టు ఇచ్చిన తీర్పును ఆధారంగా చూపాడు.

10. సదరు తీర్పును మేము పరిశీలించాము.ప్రధమంగా, *నిశ్చింతగా* ఒక *నిర్ణయానికి* రాదగిన కేసా కాదా మరియు మధ్యంతర నిషేధ ఉత్తర్వు వెలువరించడానికి ముఖ్యాంశాల మధ్య సమతౌల్యం పాటించారా లేదా అన్న సమాచారాన్ని ఒక్కొక్క కేసులోని విషయాలు మరియు రికార్డుల్లోని అంశాల పైన దృష్టి సారించాల్సిన అవసరముంది.ఆ దృష్ట్యా, సదరు జడ్జిమెంట్ అప్పీలుదారు/ప్రతివాది నెం. 1కి ఎలాంటి సహాయము చేయదని మేము అభిప్రాయపడ్డాము.

11. దిగువ కోర్టు నమోదు చేసిన నిర్ణయాల వల్ల మరియు దావా షెడ్యూలు ఆస్తులు గతంలో మౌఖికంగా విభజించబడ్డాయా లేదా అన్నది దిగువ కోర్టు ఇరు పక్షాల వాంగ్మూలాలను నమోదు చేసి నిర్ణయించాల్సి ఉంది.అందువల్ల ఈ అప్పీలులో సవాలు చేయబడిన తేదీ. 15-09-2014 నాటి ఉత్తర్వులో జోక్యం చేసుకునే ప్రాతిపదిక ఏదీ లేదు.

12. తదనుసారం, సివిల్ మిస్లేనియస్ అప్పీలు కొట్టివేయడమైనది.కింది కోర్టు వీలైనంత త్వరగా దావా పరిష్కరించాల్సిందిగా ఆదేశించడమైనది.కొనసాగింపుగా, ఈ అప్పీల్ లో ఇతర పిటిషన్లు పెండింగ్ లో ఉంటే ముగించడమైనది..ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

న్యాయమూర్తి ఆర్. సుభాష్ రెడ్డి

తేదీ.08.06.2015.

న్యాయమూర్తి ఎ. శంకర్ నారాయణ